1898 నుండి ప్రసిద్ధి గాంచినది
పండిత్.
డి గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యమునకు బలమునకు
ఆయుర్వేదాశ్రమం (ప్రై) లిమిటెడ్ 109 2 ఎన్.రోడ్ మదరాసు,17

VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd. No. H/VJ47

విశాలాంధ్ర

704918

పంపుటి 26 సంచిక 168 | విజయవాడ 13—10—76 బుధవారం | 6 పేజీలు 30 పైసలు

తలసిల బసవపూర్ణచంద్రరావు
మెమోరియల్
తేది 13 1977 తేదీ సోమవారం లాయకు ఆంధ్రప్రదేశ్ ఎగ్జామినేషన్సు మరియు వకు ప్రదర్శనలు క్రావరోడ్డువద్ద (వయా కొల్లూరు) జరుగును.
కమిటీ వారు,
తలసిల సీతారామబాబు,
క్రావరోడ్డు (వయా) కొల్లూరు
గమనిక: క్రావ తెనారి - కొల్లూరు బస్ రూటులో కలదు

బొంబాయి విమాన ప్రమాదంలో 95 మంది దుర్మరణం

ఇండియన్ ఎయిర్‌లైన్స్ చరిత్రలో ఘోర దుర్ఘటన : హైకోర్టు న్యాయమూర్తిచే దర్యాప్తుకు మంత్రి శ్రీ రాజబహదూర్ ఉత్తర్వు

బొంబాయి అక్టోబరు 12 టేసింది.

బొంబాయి నుండి మద్రాసుకు బయలుదేరిన ఇండియన్ ఎయిర్‌లైన్స్ కారవిల్లి విమానంలో అగ్నిప్రమాదానికి గురైన ఫలితంగా విమానంలోని మొత్తం 95 మంది ప్రయాణీకులు చిక్కుండి మరణించారు

నేటి వుదయం విమానం బయలుదేరుతున్న వద్దుంగా అగ్ని ప్రమాదం సంభవించిందని ఎయిర్ లైన్స్ అధికారి తెలిపారు

విమానం బయలుదేరిన వెంటనే ఒక ఇంజన్‌కు విస్ఫు అంటుకున్నదని ప్రమాదాన్ని చూచినవ్యక్తులు తెలిపారు. విమానం పైలెట్ కెప్టెన్ కె డి గుప్తా విమానాన్ని వెనక్కు మళ్ళించటానికి యత్నించాడు. అయితే విమానంలోని ఒక భాగం గాలిలోనే పేలిపోయింది మిగతాభాగం రన్ వేపైకూలి పోయిందని వారు తెలిపారు

విమానం, విమానంలోని ప్రయాణీకులు మాడిపోయారు అత్యవసర సిబ్బందిని ప్రమాదస్థలికి పంపారు

విమానంలో 17 మంది మహిళలతోసహా 89 మంది ప్రయాణీకులు, ఇద్దరు ఎయిర్ హోస్టెస్‌లతోసహా అరుగురుసిబ్బందిపున్నారు

షెడ్యూలు ప్రకారం మద్రాసు నుండి వచ్చిన బోయింగ్ విమానం బొంబాయి నుండి మద్రాసుకు ఉదయం ఆరుగంటలకు బయలుదేరవలసివుంది అయితే మద్రాసు నుండి వచ్చిన బోయింగ్ విమానం చెడిపోవడంతో కారవిల్లి విమానాన్ని ఏర్పాటు చేయటం జరిగింది.

కారవిల్లి విమానం రాత్రి 1.30 గంటలకు బొంబాయినుండి బయలు దేరింది వెంటనే విమానం యీ ప్రమాదానికి గురయింది,

అగ్నిమాపక దళాలు, అంబులెన్సులు, విమానాశ్రయం అధికారులు, పోలీసు అధికారులు ప్రమాద స్థలానికి హుటాహుటిని చేరాయి అయితే ప్రమాదంనుండి యే ఒక్కరూ బ్రతికి బయట పడలేదు

ప్రమాదానికి గురయిన విమానాన్ని

[మిగతా 3 వ పేజీలో]

రాష్ట్రపతి, ప్రధాని సంతాపం

న్యూఢిల్లీ అక్టోబరు 12

బొంబాయి విమానాశ్రయంలో నేడు జరిగిన ఘోర విమాన ప్రమాదంపట్ల రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహమ్మద్ దిగ్భ్రాంతిని వెలిబుచ్చారు

మహారాష్ట్ర గవర్నర్ శ్రీ అలియావర్ జంగ్‌కు ఒక సందేశం పంపుతూ మృతుల కుటుంబాలకు తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు

దార్ ఎసలామ్ నుండి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఒక సందేశం పంపుతూ బొంబాయిలో జరిగిన ఘోర విమాన ప్రమాదంపట్ల విచారాన్ని ప్రకటించారు.

మృతుల కుటుంబాలకు తమ తీవ్ర సానుభూతిని తెలియజేశారు

కార్పొరేషన్ వుద్యోగుల సంతాపం

ఎయిర్ ఇండియా కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ నేడు మద్రాసులో సమావేశమై బొంబాయిలో జరిగిన విమాన ప్రమాదంపట్ల తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు.

ఎయిర్‌లైన్స్ చైర్మన్ శ్రీ ఎ హెచ్ మెహతా మాట్లాడుతూ విమానం ఇంజన్‌లను ఓవర్‌హాల్ చేయటానికి ఇంకా ఎంతో కాలంవుందనగా తనకు తెలియజేయకుండా దానిఅన్నారు ఓవర్‌హాల్ చేయటానికి ముందు ఎడమవైపు ఇంజన్ మరో 1083 గంటల పాటు కుడివైపు ఇంజన్ మరో 582 గంటల పాటు ఎగిరి జీవించి వచ్చునని ఆయన చెప్పారు

విమానం బయలు దేరటానికి రెండు గంటల ముందు పరీక్షించబడిందని అన్ని సక్రమంగా వున్నట్లు తెలియజేయబడిందని చెప్పారు విమానంలో మౌలికంగా ఎలాంటి లోపం లేదని అన్నారు

గత సాయంత్రం ఈ విమానం ఢిల్లీ నుండి వచ్చిందని విమానంలో లోపాలు వున్నట్లు కూడా పైలెట్ తెలియ జేయలేదని అన్నారు

రెవిన్యూ బోర్డు రద్దు

రాష్ట్రమంత్రిమండలి నిర్ణయం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు అక్టోబరు 12

రెవిన్యూ బోర్డును రద్దుచేయాలని నేడిక్కడ సమావేశమైన మంత్రిమండలి నిర్ణయించింది.

ప్రభుత్వ భూమా హక్కులదాదాపు తెల్ల ఏమరుగా ఫీడుపొందిన రెవిన్యూబోర్డు ప్రత్యామ్నాయ పరిపాలనా వ్యవస్థ 1977 జనవరి 1 వ తేదీనాడు అమలులోకి వస్తుంది

మంత్రి మండలి సమావేశానంతరం ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు పత్రికా విలేకరులకు పై విషయాన్ని వెల్లడించారు

ప్రత్యామ్నాయ పద్ధతులో ఇకముందు వివిధ శాఖలకు ప్రాంతీయ కమిషనర్లస్థానే రాష్ట్ర స్థాయి నిర్వహణా కమిషనర్లు వుంటారని ముఖ్య మంత్రి తెలియజేశారు

గత కొన్ని సంవత్సరాలుగా కమ్యూనిస్టుపార్టీ, తదితర అధికార, ప్రతిపక్షాలు రెవిన్యూబోర్డును రద్దుచేయాలని కానసభలలో అనేకమార్లు తీర్మానాలద్వారా, శాసనసభలో ప్రభుత్వానికి తెలియజేశారు

పరిణామంగా ప్రభుత్వం ఈ విషయం పరిశీలించడానికి ప్రత్యామ్నాయ పద్ధతులను సూచించడానికి కైలాస్ కమిటీని ఏర్పరచింది.

కమిటీ విపులక సిఫారసుల పరిశీలన తదుపరి ప్రభుత్వం చివరకు రెవిన్యూబోర్డు రద్దుకు తలపెట్టింది

గ్రామీణ పేదల రుణాల రద్దుకు త్వరలో చట్టం : ముఖ్యమంత్రి వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, అక్టోబరు 12

వ్యవసాయ కార్మికులు, గ్రామీణ చేతివృత్తులవారు, చిన్న సన్నకారు రైతాంగం పైగల రుణభారాన్ని పూర్తిగా రద్దుచేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడిక్కడ ప్రకటించారు.

రాష్ట్ర మంత్రిమండలి సమావేశానంతరం సచివాలయంలో ముఖ్యమంత్రి పత్రికల వారితో మాట్లాడుతూ పై మేరకు త్వరలో ప్రభుత్వం శాసనం చేస్తుందని తెలియజేశారు.

వ్యవసాయ కార్మికులు, గ్రామీణ చేతివృత్తులవారు, చిన్న సన్నకారు రైతులపై రాష్ట్రంలో దాదాపు రు. 444 కోట్ల రుణభారం వుంటుందని అంచనా

1971 జనాభాలెక్కలప్రకారం రాష్ట్రంలో పై కుటుంబాల సంఖ్య 66 9 లక్షలు.

యల్లమందారెడ్డి హర్షం

హైదరాబాద్, అక్టోబరు 12

అనన్యంగానైనా పేద ప్రజలపై గల మొత్తం రుణభారాన్ని రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందుకు ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ గజ్జల యల్లమందారెడ్డి నేడిక్కడ హర్షాన్ని ప్రకటించారు

ఈ నిర్ణయాన్ని వెంటనే ఆర్డినెన్స్‌ద్వారా ప్రకటించాలని ఆయన కోరారు.

ప్రత్యామ్నాయ రుణ సౌకర్యాలను కలిగించే రీతిలో పెద్దఎత్తున పనులు చేపట్టడానికి తర్వాత తీసుకోవాలిం దిగా రోడ్లు భవనాలు, ఇరిగేషన్ శాఖలను ప్రత్యేకంగా ఆదేశించినట్లు శ్రీ వెంగళరావు తెలియచేశారు.

ఘోష్ మృతి

కలకత్తా అక్టోబరు 12

ప్రముఖ బెంగాలీ సినీ సంగీత దర్శకులు శ్రీ నాచికేత ఘోష్ నేటి ఉదయం యిక్కడి గుండెపోటుతో మరణించారు

ఆయనకు భార్య, ఒక కుమారుడు యిద్దరు కుమార్తెలు వున్నారు 1) 5 లో జన్మించిన ఘోష్ యిరవైవరకు 170 చిత్రాలకు సంగీత దర్శకులుగా పనిచేశారు.

బొంబాయికి ఆర్.టి.సి. బృందం

చైర్మన్ నాయకత్వాన

హైదరాబాదు, అక్టోబరు 12

ఆర్ టి సి చైర్మన్ శ్రీ నరసింగరావు పునర్వ్యవస్థీకరణ సబ్ కమిటీ సభ్యులు ఈ నెల 11 న బొంబాయి బయలుదేరారు. అక్కడ వారు బెస్ అధికారులు ఎస్ ఆర్ టి సి అధికారులతోను ప్రతిపాదనలో వున్న ఎ పి యస్ ఆర్.టి సి పునర్వ్యవస్థీకరణ విషయం చర్చిస్తారు.

మావో బార్య చియాంగ్ చింగ్‌తోసహా నలుగురు అగ్రనాయకుల అరెస్టు ?

పెకింగ్ అక్టోబరు 12

ఇటీవల మరణించిన చైర్మన్ మావో భార్య చియాంగ్‌చింగ్ మరో ముగ్గురు చైనా అగ్రనాయకులను కుట్రదారులుగా పరిగణించి అరెస్టు చేసినట్లు కొన్ని వర్గాల ద్వారా తెలుస్తున్నదని రాయిటర్ విలేకరి తెలియజేస్తున్నారు అయితే చైనా అధికార పత్రికలు ఈ విషయంపై వ్యాఖ్యానించేందుకు ఏమీ లేదని మాత్రం చెప్పారు

ఈ నలుగురు పొలిట్‌బ్యూరో సభ్యులని, తీవ్రవాదులని ఈ వర్గాలు తెలియజేశాయి షాంగై గ్రూపు పేరుతో వారు రాజకీయ ప్రభావాన్ని పొందారు.

చియాంగ్‌చింగ్ వాంగ్‌హంగ్‌వెన్, చింగ్‌చుంగ్‌చియో, యావోవెన్‌యువాన్‌ల అరెస్టును గురించి చైనా అధికారులు రహస్యంగా నివారించినట్లు ఈవర్గాలు తెలిపాయని రాయిటర్ కథనం.

40 సంవత్సరాల వయసు గల వాంగ్ హంగ్‌వెన్ చైనా కమ్యూనిస్టుపార్టీ ఉపాధ్యక్షుడు చైర్మన్ మావోకు వారసునిగా గత సంవత్సరం వరకు ఈయనను పరిగణించారు.

యావోవెన్‌యువాన్ చైనాకువెలుపల ప్రచారవిభాగ అధిపతి మాజీజర్నలిస్టు అయిన యావోవెన్ యువాన్ సాంస్కృతిక విప్లవకు ప్రారంభించినవారిలో ప్రముఖుడైనారు

వీరు నలుగురిలో ఉపప్రధాని అయిన వాంగ్‌చుంగ్ చియా అత్యంత పలుకుబడి గల వ్యక్తి అయిన సైనిక రాజకీయకమి సభ్యులు కూడా భవిష్యత్ ప్రధానిగా అయినా పార్టీ అయిన పార్టీ స్థాయి సంఘం పని అప్పుడప్పుడు పేర్కొనడం జరిగింది.

కరీంనగర్ జిల్లాకు ప్రథమ స్థానం

కుటుంబనియంత్రణ లక్ష్య సాధనలో

కరీంనగర్, అక్టోబరు 12

కుటుంబనియంత్రణ శస్త్రచికిత్స వార్షిక లక్ష్యం సాధించడంలో రాష్ట్రంలో కరీంనగర్ జిల్లా ప్రథమస్థానంలో వుందని రాష్ట్ర ప్రభుత్వ వైద్య కార్యదర్శి శ్రీ బి పి, గంగోపాధ్యాయ చెప్పారు.

ఈ జిల్లాకు కేటాయించిన లక్ష్యం 27 000 శస్త్రచికిత్సలు కాగా ఇప్పటికి 27,183 శస్త్రచికిత్సలు జరిగాయని నేడు యిక్కడ జరిగిన సమీక్ష కమిటీ సమావేశంలో చెప్పారు.

సంచార కోర్టులచే బస్సుల తనిఖీ

హైదరాబాదు, అక్టోబరు 12

అంబర్‌పేటలో సంచార కోర్టులు గత నెల 16 నుండి 29 వరకు 724 ఆర్.టి.సి బస్సులపై ఆకస్మిక తనిఖీలు చేసి 549 ప్రయాణీకులకు శిక్షలు వేసింది

టికెట్ లేకుండా ప్రయాణంచేయడం, పుట్‌బోర్డులపై నిలుచుండటం, కదులుతున్న బస్సునుండి దూకటంలాంటి నేరాలకు ఈ శిక్షలు వేసింది ఇంతవరకు సంచార కోర్టులు 35 712 ప్రయాణీకులకు శిక్షలు వేశాయి

బేడీలు వేయరాదన్న ఫెర్నాండెజ్ ప్రభృతుల విజ్ఞప్తి తిరస్కృతి

న్యూఢిల్లీ అక్టోబరు 12

విచారణ సందర్భంగా తమ చేతులకు బేడీలు వేయటాన్ని నిలకడోయించాలని బరోడా డైనమైట్ కుట్ర కేసులో నిందితులైన సోషలిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ జార్జి ఫెర్నాండెజ్, నిందితులే పార్లమెంటు సభ్యులు శ్రీ బిరేన్ షా, నలుపురు యితరులు ఢిల్లీలోనున్న ఏటిపన్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ మహమ్మద్ సమీమ్ నేడు తిరస్కరించారు.

అయితే డైనమైట్ కేసులోబెయిల్ పైవున్న నిందితుడు ప్రభుదాస్ సత్వార్ చేతులకు బేడీలు వేయరాదని న్యాయస్థానం పోలీసులకు ఆదేశించింది. ప్రభుదాస్ సత్వారీని మీసా క్రింద అరెస్టుచేశారు

ప్రస్తుత కేసులో బెయిల్ పైవుండి, మీసా క్రింద డిటెన్యూ చేయబడిన నిందితులందరికీ ఈ ఉత్తర్వు వర్తిస్తుంది.

ఈ కేసులో మొత్తం 25 నుందిపై పోలీసులు చార్జిషీటు దాఖలుచేశారు వీరిలో 22 మంది డిటెన్షన్‌లో వున్నారు. ఇద్దరు తప్పించుకుని తిరుగుతున్నారు ఇద్దరు అప్రూవర్లుగా వున్నారు

నిందితులు జార్జిఫెర్నాండెజ్, ఎన్. ఆర్. రావు, కిరిటభాయిలకు తారు విజ్ఞప్తిపై పుస్తకాలు, పండులు, బట్టలు సరఫరా చేయటానికి న్యాయమూర్తి శ్రీ సమీమ్ అనుమతి యిచ్చారు

విచారణ సందర్భంగా సంతకాలు చేయటానికి, అవసరమైతే విచారణ వివరాలు వ్రాసుకొనేందుకు గాను నిందితులందరి చేతుల బేడీలలో ఒక చేతి బేడీని తొలగించాలని పోలీసులకు ఆయన ఆదేశాలు యిచ్చారు

పోలీసులు లేకుండా నిందితులు తమ వారిని ఆదేశించారు

న్యాయవాదులతో, కుటుంబ సభ్యులతో న్యాయస్థానం గదిలో సంప్రదింపులు జరుపుకొనేందుకు అనుమతి యిచ్చారు.

విచారణ కాలంలో నిందితులకు ఆహార పదార్థాలు లేదా టీ, కాఫీ వంటి పానీయాలను సరఫరాచేయటానికి అనుమతి యిచ్చేందుకు న్యాయస్థానం తన అశక్తతనువ్యక్తం చేసింది.

మీసా డిటెన్యూలకు వారి సరఫరాకు డిస్ట్రిక్టు, సెషన్స్ జడ్జి అనుమతి విచారణ జరిపివున్నందున న్యాయస్థానం పై విధంగా తన అశక్తతను తెలిపింది.

కోర్టు విచారణకు అంతరాయం కలగించేందుకు ఫెర్నాండెజ్ పదే పదే ప్రయత్నించారు అయితే న్యాయమూర్తి అందుకు అంగీకరించక న్యాయవాది ద్వారా తాము చెప్పదలచుకున్నది తెలియజేయాలని అన్నారు

చేతులకు బేడీలు మినహాయింపు విషయంలో తాను స్వయంగా జారీచేయదలిచినవి జైలులు సూపరింటెండెంట్ ద్వారా తాను ఏటిషన్ పెట్టుకొన్నవని అందుకు అవకాశం కల్పించాలని మరో నిందితుడు వి జి రెడ్డి న్యాయమూర్తికి జ్ఞప్తిచేశారు.

గతంలో విచారణ సందర్భంగా ఫెర్నాండెజ్ న్యాయవాది శ్రీ పరేష్ షా మినహా మిగతా నిందితులందరి తరపున తాను వాదిస్తున్నానని తెలిపారని, అధికారం వారి ప్రతివాదనలను విని ఉత్తర్వు జారీ చేశానని న్యాయమూర్తి శ్రీ సమీమ్ తెలిపారు

వారిజిషీటుకు సంబంధించిన డాక్యుమెంటును ఇంగ్లీషులోకి తర్జుమాచేసి సరఫరా చేయాలని నిందితులు కోరారు ఆ విధంగా చేయవలసిందిగా న్యాయమూర్తి ప్రాసిక్యూషన్

మాజీ లెజిస్లేటర్లకు పెన్షన్

హైదరాబాద్ అక్టోబరు 12

రాష్ట్ర మాజీ లెజిస్లేటర్లకు పెన్షన్ మంజూరు చేయాలని మంత్రి మండలి సమావేశంనేడిక్కడనిర్ణయించింది,

ఒక శాసనసభ పూర్తి పదవీకాలంపాటు (ఒకఖరం) కొనసాగిన లెజిస్లేటరుకు రు. 250 అంతకు మించివున్న ప్రతిఒక సంవత్సరానికి రు 30 చొప్పున మంజూరు చేయాలని ప్రభుత్వం, మంత్రిమండలి నిర్ణయించిందని ముఖ్యమంత్రి తెలియచేశారు

ఈ పెన్షన్ మొత్తం ఎట్టి పరిస్థితుల్లో రు 600 లకు మించకూడదని కూడా పరిమితి విధించారు.

స్వతంత్ర యోధుల పెన్షన్ అమలుచే లెజిస్లేటర్లకు కూడా రెండూ కలిపి మొత్తం రు 600 మించరాదని ముఖ్యమంత్రి స్పష్టీకరించారు.

శాస్త్రీయ దృక్పథంతో భారత చరిత్రా ధ్యయనం

పూనాసభలో కమ్యూనిస్టువాయకులు త్రిపర్దేశాయ్ ఉద్బోధ

పూనా, అక్టోబరు 12

మన మహత్తరమైన చరిత్రకు గర్వపడుతూనే అదే సమయంలో తిరోగామి దోరణులను ఖండించాల్సి వుంటుందని కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎన్, జి పర్దేశాయ్ యిక్కడ అన్నారు

గత శనివారం ఇక్కడ ఎంగిల్స్ "కుటుంబం, దాని పుట్టు పూర్వోత్తరాలు, స్త్రీవేదు అస్తి, రాజ్యాంగం అనే మూడీ ప్రచురణ ఆవిష్కరణ సందర్భ గా జరిగిన సభలో ప్రసంగిస్తూ హేతువాదం, శాస్త్రీయ భౌతిక వాద దృక్పథంతో చరిత్రను విశ్లేషించాలని ఆయన అన్నారు

ఆయన ప్రసంగంలో పలుపొట్లు భగవద్గీతను విమర్శిస్తూ భగవద్గీత తత్వార్థాన్ని ప్రశ్నించి, మహిళకు ఉన్నత స్థానం కల్పించడం విపరీతమయ్యిందని ఆయాయక ప్రజల ఎడ ఉదాసీనత ప్రదర్శించడంలాంటి భోదనలకు కారణమైందని అన్నారు

ఒక చోట పరిశీలన్ని ఆశించకుండా కర్మను నిర్వహించాలని చెబుతూ మరొక చోట మనం యుద్ధంలో మృతి చెందితే వీరస్వర్గంతో కూడిన స్వర్గాన్ని చేరతామని అర్జునునితోడార్వడేరు జరిగించిన ఒకవేళ బ్రతికి వుండి విజయం పొందితే ఈ భూమిని రాజై ఏలవచ్చునని చెప్పడం జరిగిందని అన్నారు

ఆ తరువాత లోకమాన్యతిలక్ మహాత్మా గాంధీ భారతదేశ పూర్వపు చరిత్రను ప్రజల్లో విశ్వాసాన్ని ఆత్మగౌరవాన్ని, స్వాతంత్ర్యమును పొందినకు విశ్వాసాన్ని పురికొల్పుటకు ఒక సాధనంగా వుపయోగించారని తెలిపారు.

అయితే స్వాతంత్ర్యానంతరం దేశప్రజలని అడ్డుకొంటున్నవి అభివృద్ధి నిరోధకుల చేతుల్లో ఈ సాధనం పడిందని అన్నారు

పురాతన భారతదేశ జీవితంలోవున్న హేతువాదము, ప్రజాకళల ఉద్యమాలను తమ సిద్ధాంతాలను బలపరచుకోవడానికి సాధనాలుగాగల వు యోగించుకోవాల్సినవసర మున్నదని అన్నారు

పూర్వకాలం మనదేశంలో సాంఖ్యాది హేతువాద ఉద్యమాలకు భారతదేశమే పుట్టిల్లు అయినందుకు భారతీయ హేతువాదులు గర్వించాల్సి వుంటుందని శ్రీ దేశాయి అన్నారు

మార్క్సిస్టుల పోరాటం కేవలం రాజకీయ స్వభావం కలిగింది మాత్రమేకాదని, సాంస్కృతికాది రంగాల్లో తీవ్రమయిన మార్పు తీసుకరావడం కూడా దాని లక్ష్యమై వుండాలని ఆయన అన్నారు

భారతీయ తత్వశాస్త్రం పేరిట వేదాలు మాత్రమే అన్న దురభిప్రాయాన్ని ప్రగతిశీల శక్తులు రూపుమాపాలని అన్నారు

పురాతన భారత దేశంలో శాస్త్రీయ భౌతికత్వ శాస్త్రాలకు కొదవలేదని అన్నారు

పురాతన రోమన్, గ్రీకు చరిత్రలకు ఎంగిల్స్ జవాబు చెప్పారని అదేకాలంనాటి భారతదేశ చరిత్రను దృష్టిలో పెట్టుకొని పునరా వ్యాఖ్యానం జరగాలని ఆయన కోరారు

ఈ దృష్టిలో ఆదిశ, వేదాలనాటి నుండి బౌద్ధమత ఆవిర్భావ కాలంవరకు అని అన్నారు.

భారతదేశ చరిత్రకు ప్రత్యేక విశిష్ట లక్షణాలున్నాయని భారతదేశంలో వర్గదోపిడి ఇంకోవిధి రూపాన్ని సంతరించు కొన్నదని తెలిపారు

అలాగే భారతీయ గ్రామీణ అర్థవ్యవస్థకు కూడా కొన్ని ప్రత్యేకతలున్నాయని అన్నారు

ప్రాచీన భారతీయులకు పూర్వచరిత్ర పట్ల గౌరవంలేదు చారిత్రక విశిష్టతను తెలియ చెప్పాలన్న భావనకూడా లేదు. వీటి కారణంగా పరస్పర వ్యతిరేకమైన అంశాలు మిగిలిపోయాయి అధికార పూర్వకంగా క్రమపద్ధతిగా చారిత్రక సమాచారం లేకపోయింది ఇది విచారకరమైన విషయం.

అయితే అదృష్ట వశాత్తు పురావస్తు శాస్త్రము ఒక ప్రత్యేక శాస్త్రంగా శాసనాలను వెలుగులోకి తెస్తున్నది అని శ్రీ పర్దేశాయి అన్నారు

అరప్పా నాగరికత రోజుల్లో కూడా దోపిడీ వున్నదని శ్రీ పర్దేశాయ్ అన్నారు

అర్యుల రాకతో ఈ దోపిడీ మరింత తీవ్ర స్థాయికి చేరింది. ప్రత్యేకంగా గంగా మైదానం ప్రాంతంలో ఈ దోపిడీ అధికంగా వుండేది

బుద్ధుడు నాయకత్వం వహించిన ఉద్యమం ఈ దోపిడీకి వ్యతిరేకంగా నిర్వహించబడిన పెద్ద విరసన ఉద్యమం అని ఆయన అన్నారు.

సోవియట్-జపాన్ అధికార్ల చర్చలు

"మిగ్" అప్పగింతపై

టోకియో అక్టోబరు 12

మిగ్ - 25 విమానాన్ని సోవియట్ యూనియన్‌కు అప్పగించే విషయంపై సోవియట్ - జపాన్ అధికార్ల మధ్య నేడిక్కడి తర్చలు జరిగాయి.

ఇక్కడి సోవియట్ రాయబార కార్యాలయంలో విక్టర్ దెనిసోవ్, జపాన్ విదేశాంగ శాఖ తూర్పు బరోపా విభాగ చీఫ్ టాకిహీరోటోకలు విమానం అప్పగింపుకు సంబంధించిన సాంకేతిక విషయాలపై 15 నిమిషాలపాటు చర్చలు జరిపారు

టోరెంటో, అక్టోబరు 12

భారత రేడియో సమాచార శాఖ మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లా నిన్న కెనడా ప్రధాన కార్యదర్శి జాన్ టర్నర్‌ను సందర్శించారు ఉన్నతాధికారి కమ్యూనికేషన్ కార్పొరేషన్‌ను సందర్శించారు.

కరువు నివారణ పనులకు పటిష్టాత్మక పథకం నిదులు

వివిధ శాఖలకు ప్రభుత్వం ఆదేశాలు

హైదరాబాద్, అక్టోబరు 12

గత ఒక మాసంగా జిల్లాల్లో వర్షాలు లేకపోవడం ఏర్పడిన కరువు పరిస్థితిని నివారించడానికై పటిష్టాత్మక పథకం క్రింద గల విధులన్నింటిని వెంటనే కరువుపనులు చేపట్టడానికి తరలించాలింగిగా ప్రభుత్వం అన్ని శాఖలను ఆదేశించింది

నేడిక్కడ సచివాలయంలో సమావేశమైన మంత్రి మండలి అనావృష్టివల్ల రాష్ట్రంలో ఏర్పడిన పరిణితులను సమీక్షించి పై నిర్ణయం చేసినదని ముఖ్యమంత్రి వెల్లడించారు

రాష్ట్రంలో చేపట్టే కరువు నివారణ కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం నుండి కూడా ఆర్థిక సహాయం కోరడానికి మంత్రి మండలి నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు,

గ్రామీణ ప్రాంతాలలో 8 ఆటో మేటిక్ టెలిఫోన్ ఎక్స్ఛేంజీలు

ఆంధ్రా సర్కిల్‌చే ప్రారంభం

హైదరాబాదు అక్టోబరు 13

అక్టోబరు 8 కి ముగిసిన జాతీయ గ్రామీణ అభివృద్ధి వారం సందర్భంగా ఆంధ్రా టెలికమ్యూనికేషన్ సర్కిలు 8 గ్రామీణ ఆటో టిక్ ఎక్స్ఛేంజీలను ప్రారంభించింది మరో 21 ఎక్కువ మారాలకి విస్తరించవలసి వచ్చిన కారణ ఆఫీసులు 30 పెర్సిగ్ ఆఫీసులు కూడా తెరవబడినట్లు అధికార రీత్యా తెలియజేయబడింది

హువాకోఫెంగ్‌కు తోడ్పాటుగా ప్రదర్శనలు

పెకింగ్, అక్టోబరు 1

చైనా కమ్యూనిస్టుపార్టీ చైర్మన్‌గా హువాకోఫెంగ్‌ను నియమించడాన్ని బలపరుస్తూ పశ్చిమచైనా హాంగ్‌చౌ వీధుల్లో ప్రజలు పాటలు పాడుతూ వేలాదిమంది ప్రజలు గుమికూడారని ఒక ప్రయాణీకుడు విలేకరులకు తెలిపాడు

ప్రజలు గుమికూడి సభ జరిపారని చైనా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీకి హువాకోఫెంగ్‌ను చైర్మన్‌గా నియమించడాన్ని బలపరుస్తూ బ్యానర్ల ప్రదర్శించారని ఆ ప్రయాణీకుడు తెల్పాడు

రాజధానిలోను మరో మూడు నగరాల్లోను హువాకోఫెంగ్ నియామకాన్ని బలపరస్తూ పోస్టర్లు అంటించబడ్డాయి

మారిషస్‌లో అక్టోబరు 9న మహాత్మా గాంధీ ఇన్‌స్టిట్యూట్‌ను శ్రీమతి ఇందిరాగాంధీ ప్రారంభించారు మారిషస్ ప్రధాని సర్ రామ్‌గులామ్, మౌంట్‌బాటన్ దంపతులను కూడా చిత్రంలో చూడవచ్చు.

విశాలాంధ్ర

1976 అక్టోబరు 13 బుధవారం

ఘోర విమాన ప్రమాదం

హృదయాన్నికలచివేసే దుర్ఘటన శోకవారంరాత్రి 1-30 గంటలకుబొంబాయిశాంతాక్రజ్ విమానాశ్రయంలో జరిగిన ఘోర విమానప్రమాదం. 17 మంది మహిళలతో సహా 89 మంది ప్రయాణీకులు, ఆరుగురు విమాన సిబ్బంది కాలి బూడిదపాలై పోయారు. వీడ్కోలు చెప్పడానికి విమానాశ్రయానికి వచ్చిన ప్రయాణీకులబంధువులు విమానాశ్రయంలోవుండగానేఆకాశంలో 'అగ్నికందుకం'లా మండిపోయిన ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార వెల్లీ విమానం రాత్రి 1-30 గంటలకు మద్రాసు బయలుదేరింది బయలుదేరిన కొద్దిక్షణాలకు ఒక ఇంజన్‌కు నిప్పు అంటుకొన్నది. ప్రమాదాన్ని గమనించిన పైలట్ కాప్టన్ విమానాన్ని మళ్ళించి దింపడానికి ప్రయత్నించుతుండగా తృటికాలంలోనే విమానం కుప్పకూలి పోయింది.

అసలు సాయంత్రం 6 గంటలకు నిర్ణయింపబడిన నెంబరు 171 ఫ్లైట్‌తో మద్రాసు నుండి వచ్చిన బోయింగ్ విమానం బయలుదేరవలసి వుంది. కాని ఇంజన్ లోపంమూలంగా దాని స్థానే యీ కారవెల్లీ విమానాన్ని ఏర్పాటుచేశారు. ఈ మార్పుల కారణంగా 20 మంది ప్రయాణీకులు తమ ప్రయాణాన్ని విరమించుకొని మృత్యువాత పడకుండా తప్పించుకొన్నారు.

విమానప్రమాద కారణాలపై ఉన్నతస్థాయి విచారణ జరుగుతుందని ప్రమాద వార్తవిని హుటాహుటిన బొంబాయి చేరిన కేంద్ర పౌరయానాల మంత్రి శ్రీ రాజ్‌బహదూర్ ప్రకటించారు కానీ ప్రతిసారి యిలా జరిగినప్పుడల్లా విచారణ, దర్యాప్తులు చేస్తున్నారేకాని ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు సకాలంలో తీసుకోనడంలో వైఫల్యం జరుగుతున్నది. 1973 లో ఢిల్లీ పాలం విమానాశ్రయంలో జరిగిన ఘోర విమానప్రమాదంపై దర్యాప్తు జరపడానికి కమిటీని నియమించారు. సమగ్ర సమాచారం సేకరించారు. ప్రమాద కారణాలను తెలుసుకున్నారు అయినా తిరిగి ఏదో ఒక లోపం మూలాన తిరిగి ప్రమాదం జరిగింది.

గత మూడు సంవత్సరాలుగా ప్రాణనష్టం జరిగిన విమాన ప్రమాదాలు యేమీ లేవని రాజ్ బహదూర్ చెపుతున్న విషయం వాస్తవమే అయినా యిప్పుడు జరిగిన యీ ప్రమాదం ఇండియన్ ఎయిర్‌లైన్స్‌కు మాత్రం మాయనిమచ్చ తెచ్చి పెట్టింది, దాని నైపుణ్యత, సామర్థ్యాలను శంకించే అవకాశం కల్పించింది

అందువల్ల ప్రమాద కారణాలను విచారించి యికముందు ఏ మాత్రం ఏమరుపాటు లేకుండా వుండే విధంగా చర్యలు తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వంమీద ప్రత్యేకంగా పౌర విమానయాన శాఖ మీద వున్నది. ఆఖరి నిమిషంలో ఒకదాని స్థానే యింకొకటి ఏర్పాటుచేసే సందర్భంగా సాంకేతికమైన విషయాలన్నీ క్షుణ్ణంగా పరిశీలించక పోవడంలాంటి కారణాలు ప్రమాదాలకు దారితీయకుండా చూడాలి ఈ విమాన ప్రమాదంలో మృతి చెందినవారి కుటుంబాలకు ప్రగాఢ సంతాప సానుభూతులు తెలియచేస్తున్నాం.

పోరాటఫలితాలప్రతిరూపం ఇరవై అంశాల కార్యక్రమం

సమైక్య ఉద్యమానికై దివి తాలూకాఅనులు మహాసభలో శ్రీ దాసరి నాగభూషణరావు పిలుపు

కూచివూడి, అక్టోబరు 12

పేద ప్రజల ప్రతికూలత నాగుపరచేందుకు కనీసవాక్కులు, అవసరాలు సాధించేందుకు జరిగిన పోరాటాల ఫలితమే యీ ఇరవై అంశాల కార్యక్రమమని, ఎవరి దయాదాక్షిణ్యాలో ఇయిరాలేవని ఈ కార్యక్రమం అమలు జరిపించేందుకు పేద ప్రజానీకమంతా సమైక్యంగా ఉద్యమించాలని దివి తాలూకా ఇరవై అంశాల అమలు మహాసభలో రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ దాసరి నాగభూషణరావు పిలుపిచ్చారు

దివి తాలూకా కూచివూడి వెంకటరావు శ్రీ మల్లుపెద్ది రామమన్నయ్య అధ్యక్షతన యీ మహాసభ యీ నెల 11 న జరిగింది తాలూకా అన్ని ప్రాంతాలనుండి వెయ్యిమంది పాల్గొన్నారు.

శ్రీ దాసరి నాగభూషణరావు మహాసభను ప్రారంభిస్తూ స్వాతంత్ర్యం పొందిన తరువాత అనంతరం పేద వ్యవసాయ కార్మిక ప్రజానీకాన్నంతటినీ సమీకరించి ఏహక్కుల కోసం, ఏ సమస్యల పరిష్కారంకోసం పోరాటాలు సాగాయో వాటి ఫలితాలుగానే యిప్పటికు రాజకీయ సాంఘిక పరిస్థితులలో వస్తున్న మార్పుల క్రమంలో భాగంగా యీ 20 అంశాల ప్రణాళ ముందు కొచ్చాయని సూచనగా వివరించారు.

అభివృద్ధి విరోధక మితవాద, మతవాదశక్తులు పాగించిన కుట్రలను అత్యధిక పరిపక్వతతో పూర్వపరాలను ఎరవేస్తూ ప్రజానీకం అంతా రాజకీయ విభేదాలు విస్మరించి ఒక్కటిగా ముందుకువచ్చిన యీ కార్యక్రమం అమలు జరగడం అసాధ్యమని పాదయాత్రల కార్యక్రమంలో రుజువైనదని పక్షం చేశాం

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దత్తు తాలూకాలో జరిగిన కృషిని వివరించారు జిల్లా వ్యవసాయ కార్మికసంఘ అధ్యక్షులు శ్రీ కాకుమూరు దేవమందిరరావు భూపంపకాలు ఎలాంటి ఆడ్డంకులు లేకుండా సక్రమంగా అమలు జరగాలని, భూస్వాముల ఆక్రమణలోని భూములు పంపిణీ, ఇళ్ళ స్థలాలు, ఋణ సహాయం కట్టుదిట్టముగా జరగాలన్నారు.

వెంకటేశ్వరరావుస్మారకసభ

అదేరోజు రాత్రి మృతులైన మూలపాటి వెంకటేశ్వరరావు స్మారక సభ జరిగింది

సభలో శ్రీయుతులు దాసరి నాగభూషణరావు, శ్రీ దేవను దరం, శ్రీ దత్తు మూలపాటి కృష్ణుల శ్రీ పసుమూరి చెన్నకేశవరావు పసంగించారు సభానంతరం కాకి కృష్ణ దళం బుర్రకథ చెప్పారు.

కొవ్వూరు తాలూకా అధికార్ల వద్దకు రాయబారం

కొవ్వూరులో ఈనెల 8వ తేదీన కొవ్వూరు తాలూకా ఆర్థిక కార్యక్రమం అమలు అభివృద్ధి కమిటీ సమావేశం కమిటి అధ్యక్షులు శ్రీ పెగి వీరన్న అధ్యక్షతన జరిగింది చాలా కాలంగా అపరిష్కృతంగావున్న ఇళ్ల స్థలాలు, బంజరుభూమిపంపిణీ సమస్యలను వెంటనే పరిష్కారం చేయడానికి అధికారులు శ్రద్ధ చూపాలని, ఇళ్ల హీన వర్గాలకు అప్పులు మంజూరు కేవలం కాయితాలపైనే తప్ప అమలులో జరగడంలేదని పలువురు సభ్యులు తమ ప్రాంతములలో అనుభవాలు తెలియ చేశారు. సమావేశంలో వివిధ అంశాలపై మహాజరు తయారు చేసి అదిరోజు కొవ్వూరు తహసీల్దారు శ్రీ పెగి వీరన్న అప్పగించినట్లు తెలిపారు.

గోగునార మార్కెటింగు గిట్టుబాటు ధరలు

స్టాన్‌డార్డైజింగ్ బ్యూరో అధ్యక్షులు శ్రీ సి. మహేంద్రనాథ్ గారి నాయకత్వాన రాష్ట్ర మార్కెటింగ్ బోర్డు వద్దులు పెట్టింపరు 25, 26, 27, 28 తేదీలలో విశాఖ, శ్రీకాకుళం జిల్లాలోని కొత్తవలస, విజయనగరం, అనకాపల్లి, అమలాపురం వలస, పార్వతీపురం మొదలగు మార్కెటింగ్ కేంద్రాలను సందర్శించారు. శ్రీకాకుళం, విశాఖ జిల్లాలోని గోగునార ఉత్పత్తిదార సమస్యలు గోగునార మార్కెటింగ్ సమస్యలను పరిశీలన చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో గోగునార దాదాపు ఆరు హెక్టారులకు జనవరి, ఫిబ్రవరి నెలలలోను వేస్తారు. ఆగస్టు నుండి జనవరి ఆఖరు వరకు నార మార్కెటుకు వస్తుంది.

గోగునార పంట యకరం భూమిలో పండించడానికి 250/- రూపాయలు ఖర్చు అవుతుంది యకరికి నార దిగుబడి సగటున 4 క్వింటాళ్ళు వుంటుంది.

దళారుల దోపిడి

ప్రతి గ్రామంలోనూ గోగునార కొనుగోలు చేసే దళారులు వుంటారు. వట్టణాలలో వుండే షావుకార్లకు రైతులకు మధ్య ఈ గ్రామీణ దళారులు వారను బ్రోకు చేసి బేళ్ళుగాచుట్టే ప్రెసు యంత్రములు వుంటాయి. షావుకార్లు నేరుగా రైతులనుండి కొనుగోలు చేయరు. గ్రామంలో వుండే దళారీ రైతుకు ఆర్థిక ఇబ్బందులు వచ్చినప్పుడో లేదా వరవతి అవసరమయినప్పుడో అప్పుపడతాడు అప్పుపై నూటికి 20 నుండి 25 వడ్డీరేటు వసూలు చేస్తారు అప్పు తెచ్చుకున్నందుకు రైతు మార్కెటు రేటుకన్న తక్కువ ధరకు గోగునార ఈ దళారికి అమ్మాలి. కొన్ని సందర్భాలలో ధరకూడ ముందే నిర్ణయమవుతోంది. అంటే జట్టీబేరంగా ఉంటుంది.

రైతు పరుకను గ్రామ దళారులు కొని పట్టణాలలో వుండే ప్రెసు యంత్రములున బడే పెద్ద షావుకార్లకు అమ్ముతాడు పెద్ద షావుకార్లు చేసే అక్రమాలలో కొన్ని జనము బేళ్ళు చుట్టడానికి కొంత దూరం, తూకం వేసినందుకు కొంత దూరం పరుకు దాచినందుకు దూరం. పరుకు విత్త ఉంచినందుకు కొంత దూరం, ఇన్సూరెన్సుఫీజు క్రింద కొంత దూరం ఈ విధంగా ప్రతి బేలుమీద 7 రూపాయలవరకు వసూలు చేస్తూంటారు. ఈ వసూళ్ళకు రశీదులుంటూ వుండవు.

రైతు పరుకు గ్రేడు చేయకుండానే విడి పరుకును అమ్ముతాడు. మధ్య దళారీలు రైతు పరుకు తక్కువ గ్రేడు నిర్ణయిస్తారు. ఇక తూకంలో చేసే మోసం వేరుగా చెప్ప నవసరంలేదు

ముఖ్యమైన మార్కెట్ కేంద్రాలు

శ్రీకాకుళం జిల్లాలో అమదాలవలస, పార్వతీపురం, బొబ్బిలి, పొందూరు, భామిని పట్టణం, పీసుపాత్రుని, రాజాం గోగునార మార్కెట్ కేంద్రాలలో ముఖ్యమైనవి అలాగే విశాఖ జిల్లాలో గణపతి నగరం, విజయనగరం, కొత్తవలస మార్కెట్ కేంద్రాలు కూడ ముఖ్యమైనవే.

ప్రభుత్వ చర్యలు

ఈ వర్తకుల, మధ్య దళారుల, దోపిడీని అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కొన్ని చర్యలు తీసుకొన్నది వీటిలో ముఖ్యమైనది క్రమబద్ధమైన మార్కెట్ యార్డులను ఏర్పాటు చేయడం పైన పేర్కొన్న ముఖ్య వ్యాపార కేంద్రాలలో క్రమబద్ధమైన మార్కెట్ యార్డులను ఏర్పాటు చేసి, గోగునార కొనుగోలు, అమ్మకాలను క్రమబద్ధం చేసి మధ్య దళారుల అక్రమ చర్యలను అరికట్టడానికి ఉపక్రమించడం జరిగింది, అయితే పై అన్ని స్థలాలలోను వాటియైన మార్కెట్ యార్డులు ఏర్పడలేదు, పరుకు విత్త కొదవు సౌకర్యాలు ఏర్పాటు చేయబడలేదు.

గోగునార వ్యాపారస్తులు. మధ్య దళారులు పేరిగా లైసెన్సుపొంది వుండాలని వీరు ముడి నారను (బూడగా) అంటే శుభ్రచుట్టకుండ కొనాలని కొన్న పరుకును క్రమమైన లిక్విడేటు వుండాలని ఆదేశించడం జరిగింది. అలాగే కొన్న పరుకును విలువ మార్కెటింగ్ అధికారి సమక్షంలో చెల్లించాలని కూడ ఆదేశించడం జరిగింది దీనివల్ల వ్యాపారంలో కొన్ని అక్రమాలు అరికట్ట బడటానికి అవకాశం ఏర్పడింది.

గ్రేడింగ్

రైతులు తమ పరుకును గ్రేడింగ్ చేయకుండానే వ్యాపారస్తులకు అమ్మడంవల్ల రైతులు దోపిడీకావడానికి, పరుకును సక్కువ గ్రేడ్ చేయడానికి అవకాశం కలుగుతుంది. అందువల్ల రైతు స్థాయిలోనే పరుకు గ్రేడింగు చేయడానికి ఏర్పాటు జరగాలి దీనిని గురించి రైతులలో విస్తృతంగా ప్రచారం చేయాలి మార్కెటింగు

శ్రీ వై. వి. కృష్ణారావు

కాకినాడలో వై ఆర్లు ఈ ఏడాది రైతుస్థాయిలోనే గ్రేడింగు చేయడానికి కొద్ది ప్రాంతములో పూనుకున్నారు 50,000 క్వింటాళ్ళ గోగునారకు గ్రేడ్ చేయడం జరిగింది. దీనివల్ల రైతులు తమ పరుకుకు ఎక్కువ ధర పొందడానికి వీలయింది. ఈ విధంగా అన్ని గ్రామాలలో జరిగేటట్లు మార్కెటింగ్ శాఖ తోడ్పడవలసి వుంది.

పరుకు నాణ్యత పెంచడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం కూడ అవసరమే, గోగునను చిన్న చిన్న గుంటలలో మోపులుగా కట్టి నూనెవేయడం, మోపులపై మట్టిని కప్పడం, మురికి నీటిలోనే నారను దుంకడం జరుగుతుంది. దీనివల్ల పరుకు నాణ్యత దెబ్బతింటోంది.

అందువల్ల అధునాతన పద్ధతులు రైతులలో బాగా ప్రచారం చేయాలి. ఈ దిశలో జరగవలసిన పని చాలా వుంది.

పరవతి

వెనుకబడిన ప్రాంతంలో అతి పేద సామాన్య రైతాంగం వీరికి ఆర్థిక స్తోమత బొత్తిగా లేదు. అందువల్ల సావుకార్లవద్ద అప్పులు తెచ్చి వివరీతంగా నష్టపోతున్నారు వంట హామీపై ఎకరానికి రూపాయలు 300 దొరుకున వహకారసంఘాలు వాణిజ్య బ్యాంకులు అప్పులిచ్చే సౌకర్యాన్ని కలిగింది గ్రామస్థాయి వ్యాపారుల కబంధ హస్తాలనుండి రైతాంగాన్ని విముక్తి చేయాలి

మార్కెటింగ్ యార్డులు

ఇంతకుముందే పేర్కొన్నట్లు క్రమబద్ధమైన మార్కెటు యార్డులు నెలకొల్పడానికి కృషి జరుగుతుంది ఇప్పటి కార్యక్రమం ప్రకారం అన్ని యార్డులకు అవసరమైన భూమిని స్వాధీనం చేసుకోవడం అమలుతున్న సౌకర్యాలతో యార్డులను నిర్మించి, పరుకు విత్తకు గోడవును సౌకర్యాలు, పరుకు హామీపై అప్పు ఇవ్వడానికి వాణిజ్య బ్యాంకుల శాఖలు అన్ని కేంద్రాలలోను ఒక ఏడాది లోగా నిర్మాణం చేయాలి

గిట్టుబాటుయినధరలు

వ్యవసాయదారు పండించే పంటకు గిట్టుబాటు ధర, స్థిరమైన మార్కెటింగు సౌకర్యాలు వున్నట్లయితే వ్యవసాయ పంటల ఉత్పత్తి పెంపుకు ఎంతగానో తోడ్పడుతుంది అయితే ఇంతవరకు ఈ ముఖ్యమైన సూత్రము ప్రభుత్వఆమోదం పొందలేదు. ఆహార ధాన్యాలకు, మరికొన్ని వ్యవసాయ పంటలకు గిట్టుబాటు ధరలు గాక మద్దతు ధరలను కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తోంది

దీని సమసరించి కలకత్తాలో నున్న జూట్ కమిషనర్ వివిధ రకాల గోగునారకు నిర్ణయించిన మద్దతు ధరలు ఈ క్రిందివిధంగా వున్నాయి

(ధరలు క్వింటాలుకు రూపాయలలో)

నెం	గ్రేడు	1973 74	74-75	75 76	76 77
1	ఉన్నత శ్రేణి	126 50	136.00	148.00	159 50
2.	ప్రత్యేక మధ్యరకం	118.40	128.00	138.00	149 50
3.	మధ్య రకం	106.40	116 00	128.00	139 50
4	తక్కువరకం	96-35	106 00	118 00	129 50
5	అంతకన్న తక్కువరకం	88 30	89.00	101 00	112.50
6	నాసికరకం	81.60	86.00	93 00	109.50

జూట్ కార్పొరేషన్

ఏ వర్తకులపై నిర్ణయించిన ధరలకు పరుకు కొనుగోలు చేయడం లేదు, ఈ ఏడాది మార్కెటులో ధరలు బాగా తగ్గి వున్నాయి రైతుకు సద్దుకు ధర యిచ్చినందుకు కొనుగోలు చేయవలసిన జూట్ కార్పొరేషన్ అఫ్ ఇండియా తమ కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహించడం లేదు మార్కెటులో నేరుగా రైతుకుండి పరుకు కొనుగోలు చేయడంలేదు. ఏజెంట్ల ద్వారానే జూట్ కార్పొరేషన్ అధికారులు కొనుగోలు చేస్తున్నారు. రెండవది వీరు 4 క్వింటాళ్ళు మాత్రమే. దాని పై 6 క్వింటాళ్ళకు పెంచడానికిగాను అధునాతన సద్దుకులు అవలంబించాలి.

4. పరుకు నాణ్యతను పెంచడానికి గ్రేడింగు గ్రామస్థాయిలో జరగడానికి చర్యలు తీసుకోవాలి

5. క్రమబద్ధమైన మార్కెటు యార్డులు గోదాములు సౌకర్యాలు, వాణిజ్య బ్యాంకుల శాఖలలో అధునాతనమైన యార్డులు నిర్మాణం, కొనుగోలు...అమ్మకాలు జరగాలి వ్యాపారుల అక్రమాలను, దోపిడీని అరికట్టాలి దీనికి అవసరమైన ఉద్యోగ వ్యవస్థను నియమించాలి.

సాగర్ ప్రాజెక్టుక్రింద పంటలు దెబ్బతిన్నప్రాంతాలలో శిస్తురెమిషన్

గుంటూరు జిల్లా రైతుసంఘ అధ్యక్షులు శ్రీ మందపాటి వాగిరెడ్డి విజ్ఞప్తి

గుంటూరు, అక్టోబరు 12

నాగార్జునసాగర్ ప్రాజెక్టుక్రింద వున్న పొలాలలో పంట దెబ్బతిన్నచోట్ల ప్రభుత్వం పరిశీలించి శిస్తు రెమిషన్ ప్రకటించాలని గుంటూరుజిల్లా రైతుసంఘం అధ్యక్షులు, శాసన సభ్యులు అయిన శ్రీ మందపాటి వాగిరెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

పై ప్రాంతంలోని రైతులు తక్కువి ఋణాలు, బ్యాంకుల అప్పులు తాయిదా వేసిన వారు పంటవేసుకొనుటకు ఋణాలు విరివిగా మంజూరు చేయాలని ఆయన కోరారు ఏప్రిల్ నెలాఖరు వరకు కాల్వలకు నీరు వదలి రైతాంగానికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు ప్రాంతంలో గత నెలరోజులుగా వర్షాభావం వలితంగా ముప్పాతిక భాగం మిరపపంట దెబ్బతిని పోయింది మిగిలిన పంటకు తెగుళ్ళు విపరీతంగా పోకుతున్నవి. వర్షాభావం కారణంగా వున్న రాశి పోతున్నది. కాల్వల ద్వారా వచ్చు నీటి వలన రోజుకు ఎకరం పొలంకూడా తడి పని పరిస్థితి ఏర్పడింది.

నాగార్జున సాగర్ ఏరియాలో పెర్మ్యూర్ బ్యాంకులు దత్తతగ్రామాలు అతి తక్కువ వ్యాపారస్తులు రైతులకు ఋణాలివ్వడం పూర్తిగా నిలిపి వేశారు రైతులకు పూనుకు తెగుళ్ళు నుండి పంటలను రక్షించుకొనుటకు అవసరమైన రసాయనిక మందులు కొనుగోలుకుకూడా డబ్బులేకయమయాతనలు పడుతున్నారు.

ఇంకొక కారం రోజులు వర్షంలేక పోతే ఎంతో అప్పుతో కూడుతున్న ప్రతి పంట కూడ రైతులచేతికి దక్కే అవకాశం వుండదు

మాగాణి పొలాలు పరివంట దిగుబడి సగానికి తగ్గు ప్రమాద మేర్పడింది,

గ్రామాలలో వ్యవసాయ కార్మికులపొట్టు చెన్న నక్కర లేదు. పేసిన పంటలు ఎండి పోవడంతో పొలం పనులకు పిలిచే వారు లేక వ్యవసాయ కార్మికులు పస్తులు, అర్థపస్తులతో మనుగడ సాగిస్తోన్నారు. కనుక ప్రభుత్వం నాగార్జునసాగర్ ప్రాంతంలో ఏర్పడిన తీవ్ర పరిస్థితులను గమనించి ప్రసంద వ్యాపారులుకాదుఆయకట్టుప్రాంతంలో రోడ్ల అభివృద్ధికి కేటాయించిన నిధులను నిధులను చేసి ఆయకట్టు ప్రాంతములో రోడ్ల పనులు ప్రారంభించి వ్యవసాయ కార్మికులకు పనులు కల్పించాలి

నాగార్జున సాగర్ ఆయకట్టు రైతులపై ప్రభుత్వం విధించ తలపెట్టిన భూమి అభివృద్ధి పన్ను మున్నగు అదనపు పన్నుల విధింపును విరమించాలని శ్రీ నాగిరెడ్డి తమ ప్రకటనలో కోరారు.

రాజమండ్రి తాలూకాలో

రాజమండ్రి అక్టోబరు 12

రాజమండ్రి తాలూకా గోకవరం, బూరుగుపూడి ప్రాంతంలో వివిధ గ్రామాలకి చెందిన మెరక పంటలు వర్షాభావంచేత పూర్తిగా నాశనమయిపోతున్నాయి.

బోరింగులూ, కొద్దిపాటి నీటివనరులున్న చోట తన్ని విధ రకాల మెరక పంటలన్నీ దెబ్బతిన్నాయి

బుర్రద కాల్వ ప్రాజెక్టు ఈ ప్రాంతాల నీటి ఎద్దడిని తీర్చి కాస్తంతగా రైతాంగానికి నీటి సమస్య తీరుస్తుందని ఎన్నో వాగ్దానాలు యివ్వడం, పథకాలు జరపడం, మంత్రులు వాగ్దానాలు చేయడం జరిగిందనీ ఈమెరక ప్రాంతపు రైతాంగం నిరాశకి యథాతథంగానే వుంది.

అంతేకాక రాజమండ్రి తాలూకా పల్లపు ప్రాంతాల రైతాంగం, ధవళేశ్వరం ఆనకట్ట తూర్పుకాల్వ నీటిమీద ఆధారపడ్డ రైతాంగం, కాల్వలో నీరులేక అనేక పంటలు కోయడమూ, మానడమూ అన్న ఆందోళనలో వున్నారు ధవళేశ్వరం వద్ద తూర్పు కాల్వలోకి నీళ్ళు తోడడానికి పెట్టిన స్లుయిస్ 21 పంపులు పనిచేయని స్థితికి వచ్చాయి. ఈ పంపులు గోదావరి అనకట్ట క్రింద నెలకొల్పడం జరిగింది. అనకట్ట ఎగువ భాగాన పెట్టవలసిన పంపులు క్రింద భాగంలో పెట్టడం అక్కడ వరిగా నీరు నిలవక పోవడంతో పంపులకి పనిలేకుండా పోవడం, కాలవలో నీటిచుక్క లేకుండా పోవడం జరిగింది.

రాజమండ్రి తాలూకా మెరక రైతులు, పల్లపు ప్రాంతం రైతులు ఈ పంటవత్సరం ఒకే రకం కష్టకాలాన్నేదుర్కొంటున్నారు.

గొర్రికండి కాల్వకు నీటి సరఫరాకు విజ్ఞప్తి

తూర్పు గోదావరిజిల్లా, పెద్దాపురం తాలూకాలో చేరిన గొర్రికండి (కాల్వ) ఏరియా సుమారు 20 వేల ఎకరములు సాగు భూమి వున్నది ఈ గొర్రికండి కాల్వ, ఏలేరు కాల్వకు వుపకాల్వ అయినప్పటికి, ఏలేరు నీటిలో హక్కులేని కాల్వ ఏటివటు గ్రామములకు నీరు ఎక్కువ అయినప్పుడు అదనపు నీరు గొర్రికండి కాల్వకు వదులుట గాని, లేక, ఏలేరునకు నల్లదుగుల నీటికి మించి వచ్చినప్పుడుగాని గొర్రికండికి నీరు వదులుట రివాజై వుంది.

కాని వర్షాభావముచే ఏలేరునకు నీరు తక్కువగా అందుటచేతను, అ తక్కువ నీటిలో కొంతభాగమును పల్లపు కాల్వనకు మళ్లించి, గోదావరి డెల్టా భూములకు నంపుచేస్తూ వుండుటచే గొర్రికండి కాల్వకు, సుమారు నెల రోజులనుండి నీరు రాక, పర్వములు పడక, పొట్టమీదనున్న వరిచేలు సుమారు 15 వేల యకరములు యానకుండా ఎండిపోయే ప్రమాదమునకు గురించి వుండి. పి డబ్లు డి. వారిని నీరు యిమ్మనమని అడిగితే ఏలేరునకు నీరు తక్కువగా వుంటే, వంటులేని గ్రామాలకు నీరు నడవమని చెప్పుతూ వున్నారు. గొర్రికండికి నీరు వస్తే చేయించదగిరోజే 20,వేల ఎకరములు మాగాణి పని వంట రైతులకు దక్కకుండా నాశనమైపోతుంది, కనుక వెంటనే ప్రభుత్వము కలుగచేసుకొని గొర్రికండికి నీరు సకరవా చేయించవలసిందిగా మాజీ శాసనసభ్యులు శ్రీ రావు వెంకట సూర్యారావు ఒక ప్రకటనలో కోరారు.

అనంతపురంజిల్లాలో కరువు తీవ్రత

శాసన సభ్యులు శ్రీ వెంకటరెడ్డి ప్రకటన

అనంతపురం, అక్టోబరు 12

అనంతపురం జిల్లాలో వర్షాలు పడనందున కరువుపరిస్థితి తీవ్రతరమవుతూవుందని శాసన సభ్యుడు శ్రీ అనంత వెంకటరెడ్డి ప్రకటించాడు.

జూన్, జులై నెలలో దక్షిణ ప్రాంతములో కొంత వరకు వర్షం కురవడంతో విత్తనం పడిందని. ఉత్తర ప్రాంతములో ఆగస్టు నెలలో కొంత వర్షం పడడంతో కొందరు రైతులు విత్తనం వేసుకున్నారని, అ తర్వాత ఇప్పటి వరకు జిల్లాలో వర్షం పడలేదని అందువల్ల వేసుకున్న పైర్లు ఎండిపోతున్నాయన్నాడు. ఒక వేళ యిప్పుడు వర్షం పడినా ప్రయోజనం వుండదన్నారు.

కాబట్టి ప్రభుత్వం వెంటనే మేల్కొని కరువునివారణ పనులు కల్పించాలన్నారు. శిస్తులు, అప్పులు వసూళ్ళుకాయిదా వేయాలన్నారు. పంటలకు శిస్తు రెమిషన్ యివ్వాలన్నారు.

తిరువూరు తాలూకాలో

తిరువూరుతాలూకాలో సెప్టెంబరు మొదటి వారం నుండి ఇంత వరకు వర్షాలు పడనందున జొన్న తడితర పంటలు వేయలేని పరిస్థితి ఏర్పడింది రైతులు వున్నారు,

తాలూకాలో మైనరు ఇరిగేషను చెరువులు, పి డబ్ల్యు డి. చెరువులు పూర్తిగా ఎండిపోయాయి. వరి చేలు ఎండిపోతున్నాయి, వరి పొట్టతోవున్న ఈ తరుణంలో వర్షాభావంవల్ల పైర్లు ఎండి పోతుండడంవల్ల రైతులు తల్లడిల్లి పోతున్నారు.

చేరువగా పంటకుకూడా పెద్ద నష్టం సంభవించింది. నీళ్లకు దాపటం లేదు, అనక పెట్టుబడులు పెట్టి వేసిన మిర్చి తోటలు పూర్తిగా ఎండిపోయాయి.

ఇటువంటి దుస్థర పరిస్థితులలో రైతులకు తక్షణమే సహాయ కార్యక్రమాలను చేపట్టవలసిందిగా తిరువూరు బాకు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ కె సత్యనారాయణ రావు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్నికోరారు

అన్నిరకాల ఋణాల వసూళ్ళు వాయిదా వేయవలసిందిగాను, వ్యవసాయ కూలీలకు పనులు కల్పించవలసిందిగానూ, వారి కార్యాలను తిరువూరు ప్రాంతంలో త్రవ్వించి కార్యత కరువు నివారణకు తోడ్పడవలసిందిగానూ అయన ప్రభుత్వాన్ని కోరారు.

గుంటూరుజిల్లాలో రెండవ పంటకు ఏర్పాట్లు

వ్యవసాయశాఖ అధికార్ల వివరణ

గుంటూరు, అక్టోబరు 12

గుంటూరుజిల్లాకు చెందిన కృష్ణా నదీ డెల్టా ప్రాంతంలో ఒకటక్క 69 వేల 695 ఎకరాలు, నాగార్జునసాగర్ తాలూకాలో 14 వేల 3 వందల 45 ఎకరాలు పిన్నకొండ తాలూకాలో 14 వందల 20 ఎకరాలు, పత్తిపాడు తాలూకాలో 17 వేల 74 ఎకరాలు, నర్సారావుపేట తాలూకాలో 21వేల 8 వందల 44 ఎకరాలు పొలంలో రైతులు 2 వ పంట వేసుకొనుటకు తగిన ఏర్పాట్లు చేపట్టినట్లు వ్యవసాయశాఖ అధికారులు తెలియ చేశారు.

ఇందుకుగాను 540 టన్నులు మేలి రకపు పొట్టి వరి వంగడముల విత్తనాలు సరఫరా చేయనున్నట్లు తెలిపారు.

రైతులకు ఋణాల క్రింద 50 లక్షల రూపాయలు ప్రభుత్వం ద్వారాను, కోటి రూపాయలు సహకార సంస్థల ద్వారాను ఇచ్చుటకు తగినపర్యాప్తులను జిల్లా అధికారులు చేపట్టినట్లు వ్యవసాయశాఖ అధికారులు తెలియ చేశారు.

నెల్లూరులో తీవ్రతరమవుతున్న కామెర్ల వ్యాధి

నెల్లూరు అక్టోబర్ 12

నెల్లూరులో కామెర్ల వ్యాధి ప్రబలి పోతున్నందున ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.

3 మాసాల క్రితం ప్రారంభమైన ఈ వ్యాధి క్రమేణా ఎక్కువలు ప్రమాదకారిగా పరిణమిస్తున్నది ఈ ఏడాది మరీ ఎక్కువయింది.

గత నెల ఆరోగ్య మంత్రి బాలిరెడ్డి పాలెంలో పర్యటించిన సందర్భంగా ఈ అంటువ్యాధి గురించి పత్రికల వారు ఆయనకు వివరించారు

ఈ వ్యాధి పోకడానికి గల కారణాలను కనుగొని, దానిని నిరోధించడానికి తర్యలు సూచించేనిమిత్తం ఒకనిపుణుల్ని పంపడానికి ఆయన వాగ్దానం చేశారు.

(వి. వి)

ప్రాంతములోని రైతాంగం క్రమబద్ధమైన పేద్దపు విధానమును ప్రవేశ పెట్టేందుకు జిల్లాపరిషాలవా యంత్రాంగాన్ని ప్రేరేపిస్తూ వచ్చే సంవత్సరాలలో కూడా ఈ పద్ధతిని కొనసాగించాలని కోరుకుంటున్నారు.

సబ్‌కలెక్టరు శ్రీ సంపత్, ఒంగోలు వ్యవసాయ ఆసిస్టెంటు కలెక్టరు శ్రీ ప్రసాద్ సహాయ వ్యవసాయ అధికారి శ్రీ రామకృష్ణ ఎర్రూరుని డి ఓ శ్రీ భాస్కరన్ కలెక్టరు వెంట వున్నారు.

విశాలాంధ్ర పుస్తక ప్రదర్శనశాల

తిరుపతిలో

తిరుపతి, అక్టోబర్ 12

ఇక్కడి విద్యార్థి కేంద్రంలో విశాలాంధ్ర పుస్తక ప్రదర్శనకు శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ తెలుగు విభాగాధిపతి ప్రొఫెసర్ జి. ఎన్. రెడ్డి ప్రారంభోత్సవం చేశారు

సామాజిక మార్పుకు, భౌతికవాద అలవడ దోరణులు కల్గిన పుస్తకాలను ప్రచురిస్తున్న విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్‌ను అయన అభినందించారు

అర్థిక, శాస్త్రీయ పబ్లిషింగ్‌లో మంచి అభివాదాలను ప్రచురిస్తున్నందుకు అర్థికవిభాగం అధిపతి శ్రీ డి. ఎల్. నారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

చౌకధరలకు నిజమైన పుస్తకాలను అందిస్తున్నందుకు విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్‌ను యూనివర్సిటి లైబ్రేరియన్ శ్రీ ఆర్ శ్రీనివాసాయుడు అభినందించారు.

బ్రాంచి మేనేజర్ శ్రీ వి ఎస్ రామారావు స్వాగతం చెప్పి, వందన సమర్పణ చేశారు. (పి. వి)

పచ్చిమిర్చి రవాణాకు పార్సిల్ వ్యాన్

హైదరాబాద్, అక్టోబర్ 11

పచ్చిమిరపకాయల రవాణాకు కాచిగూడా బారంగబాద్‌లమధ్య నడిచే నెం. 551 అజంతా ఎక్స్‌ప్రెస్‌కు ప్రతి సోమవారం బుధవారం, శనివారం, ఒక పార్స

రాజ్యాంగ ఉపక్రమణికలో "సోషలిజం" "సెక్యులరిజం" పదాల చేర్పుపట్ల హర్షం

భారత జాతీయ మహిళా సమాఖ్య ప్రకటన

జలంధర్, అక్టోబరు 12

రాజ్యాంగానికి ప్రతిపాదించిన సవరణలు రాజ్యాంగ ఉపక్రమణికలో సెక్యులరిజం-సోషలిజం పదాలను చేర్చాలన్న ప్రతిపాదనవల్ల నిన్న యిక్కడ ముగిసిన భారత జాతీయ మహిళాసమాఖ్య 9 వ మహాసభ హర్షం ప్రకటించింది.

పార్లమెంటరీ తరహా ప్రభుత్వాన్ని కొనసాగించాలని, ప్రాథమిక హక్కులు కంటే ప్రభుత్వ విధానాల ఆదేశ సూత్రాలకు ప్రాధాన్యత యివ్వాలన్న ప్రకటనవల్ల మహాసభ హర్షం ప్రకటించింది.

ఆర్థికస్వాతంత్ర్యాన్ని సంపాదించేందుకు, వెనుకబాటుతనాన్ని నిర్మూలించేందుకు అన్నిరకాల దోపిడీకి వ్యతిరేకంగా నిర్దిష్టమయిన తర్యలు తీసుకోవాలని మహాసభ డిమాండు చేసింది

అయితే ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుగా కొనసాగించడం వల్ల మహాసభ విచారాన్ని వ్యక్తం చేసింది. ఉపక్రమణికలోని సోషలిజంనుదానికి యిది వ్యతిరేకమని, సమాజంలో ప్రగతిశీల సామాజిక ఆర్థిక మార్పులకై తీసుకొనే తర్యలకు అవరోధం కల్పిస్తుందని మహాసభ పేర్కొంది. ప్రాథమిక హక్కులలో 'పనిచేసే హక్కును' చేర్చాలని మహాసభ డిమాండు చేసింది

పురుషులతో సమాన స్థానం

సమాజంలో పురుషులతో సమానంగా గౌరవప్రదమయిన స్థానాన్ని సాధించేందుకు మహిళలు ఐక్యంగా పోరాడాలని మహాసభ పిలుపిచ్చింది.

వరకట్నం యిచ్చి పుచ్చుకోవడాలను నిషేధించాలని సరంగా పరిగణించాలని మహాసభ కోరింది.

మహిళలు ఇళ్ళలో ఎక్కువగా ఉపయోగించే వంటగ్యాస్, కుక్కరీ కాపింగ్ మెషిన్, ఓవన్స్, టోస్టర్లను సబ్సిడీ లేకుండా సరఫరా చేయాలని కోరింది

పిల్లల పోషణకు సంబంధించి విధానాల దృష్టిలో పరస్పర అభిప్రాయాలు తెలుసుకోవాలన్నక్లాజునుబొందుపరచినందుకు మహాసభ హర్షం ప్రకటించింది

విడాకులు యివ్వినప్పుడు భార్యకు భర్త జీవనంనుండి కొంత డబ్బు యివ్వాలని మహాసభ కోరింది

మహిళలకు ఉచిత న్యాయ సహాయాన్ని అందించాలని, జారీ బిలేన్ వంటి సంస్థలను ప్రతిజిల్లాలో నెలకొల్పాలని మహాసభ కోరింది.

సంవత్సరాలు గడిచి పార్లమెంట్ల వరకూ మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచాలని మహాసభ డిమాండ్ చేసింది, 20 అంశాల కార్యక్రమం అమలులో మహిళలు భాగస్వాములు కావాలని సత్యులకు విజ్ఞప్తి చేసింది

స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతోకూడిన జీవనానికై దక్షిణాఫ్రికా మహిళలు ప్రజలు సాగిస్తున్న పోరాటంపట్ల మహాసభ సంపీ భావాన్ని ప్రకటించింది.

మహిళా విముక్తికై సమైక్య పోరాటం

కట్టుబడిన విధానం, ఇతర సామాజిక కృంగుబాటులనుండి మహిళా విముక్తికై సమైక్య పోరాటం సాగించాలని జాతీయ మహిళా సమాఖ్య 9 వ మహాసభ పిలుపిచ్చింది.

మహిళా విముక్తికి జారి పునరాలోచనికి తోడ్పడాలని కాంగ్రెస్ తదితర ప్రగతిశీల శక్తులతో అన్నిస్థాయిల్లో సంయుక్త కమిటీల ద్వారా కృషిచేసి 20 అంశాల ఆర్థిక కార్యక్రమం క్రింద సాయం అందిస్తాలని పిలుపిస్తోంది

మహిళలకు ఉపాధిభద్రతకూడా పెంచడం "పై సంతో సంపంలో వగం మంది శ్రీలకు అవకాశం ఇవ్వడం వల్ల హర్షం వెలిబుచ్చింది.

కట్టంలో వ్యవసాయం, భవననిర్మాణం యితర పరిశ్రమలలోని అన్ని తరగతుల మహిళలను చేర్చాలి. జారికి ఉపాధి అవకాశాలు పెంచాలి. మహిళలను యజమానులు రిక్రూట్ చేయకుండా రక్షణలు కల్పించాలని డిమాండ్ చేసింది.

ఒరిస్సా అంతటా అనావృష్టి

భువనేశ్వర్, అక్టోబరు 11

ఒరిస్సాలోని 13 జిల్లాల్లోను వర్షాభావం ఏర్పడిందని రెవిన్యూ మంత్రి శ్రీ బల్లవ పాణిగ్రాహి నేడిక్కడ తెలిపారు.

కంధర్‌పూర్, సుందర్‌పూర్, కొయంజార్ జిల్లాలో శ్యంటింపి వర్షాన అనంతరం ఆయన వ్యక్తిగత జారిలో మాట్లాడుతూ, ఆ యా ప్రాంతాల్లో మొత్తంలో వంటలు 1/5 వ వంతు దెబ్బతిని పోయాయని చెప్పారు.

రేడియో

గురువారం - అక్టోబరు 14

శక 1898 అశ్వయుజ 22

హైదరాబాద్ (ఎ)

ప్రసారం 1

6.00 వందేమాతరం; 6.10 భక్తిరంజని. 6.55 వ్యాఖ్య; 7.30 చిత్రసీమ; 8.30 కె ఆర్. సుబ్రహ్మణ్యం, గానం: ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.45 ఉన్నత పాఠశాలకు, 12.05 ప్రాథమిక పాఠశాలకు; 1.00 చిత్రసీమ. ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.30 సంస్కృత వరితయం; 5.45 సంగీత మధ, ఎన్. బాలసుందర్, వీణ; 8.00 నాటిక; 8.15 సంగీత సాహిత్య సౌరభం, సంధ్యాకందనధ, శ్రీవిజాతరావు ప్రవచనం; 8.44 జానపదగేయాలు; 9.30 జాతీయ రూపకం; 10.00 సంగీత మధ, ఎన్. బాలసుందర్, వీణ; 10.30 జాతీయ రణ మూడవ ప్రసారసమాప్తి.

విజయవాడ

ప్రసారము 1

6.00 వందేమాతరం ఉదయం ప్రసార విశేషాలు, దేశభక్తి గేయం; 6.15 భక్తిరంజని; 7.45 ఒక్కొక్క మెట్టు పదుగురిణ, పి. వి. రమణనాథుడు; 8.30 ముసుగోటి చినఆంజనేయులు, నాదస్వరం; 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారం II

11.45 ఉన్నత పాఠశాలకు; 12.05 ముసుగోటి చినఆంజనేయులు నాదస్వరం; 1.00 చిత్రతరంగిణి; 1.30 గ్రామలక్ష్మి; 2.10 హైస్కూళ్ళకు; 2.30 ప్రసార సమాప్తి

ప్రసారం III

5.30 సంస్కృత వరితయం; 5.40 చదువరై మతి అయ్యంగార్, గానం. 6.35 యువవాణి, ఆర్ ఉమాదేవి, కర్ణాటక సంగీతం; 7.00 మార్కెట్ దరలు 7.15 వంటసీమలు; 7.45 హైదరాబాదులో; 8.00 నాటిక; 9.15 విజ్ఞాన వాహిని, కె సుబ్బారావు; 9.30 జాతీయ రూపకం; 10.00 కెమ్మంగుడి శ్రీవిజాత అయ్యంగార్, కర్ణాటకసంగీతం; 10.30 ప్రసారసమాప్తి

భారత్ - అమెరికా సంబంధాల మెరుగుకు పరస్పర అవగాహన

-అవసరమని శ్రీ చావన్ ఉద్ఘాటన

కాన్‌ప్రాన్సిస్కో అక్టోబరు 12

పరస్పర అవగాహనకు ఆసక్తిని ప్రకటించినట్లయితే భారత్-అమెరికాల మధ్య మంచి సంబంధాలు నెలకొల్పుకోవడం అసాధ్యమేమీ కాదని విదేశాంగమంత్రి శ్రీ వై. బి. చావన్ నిన్న యిక్కడ చెప్పారు.

కాన్‌ప్రాన్సిస్కో ప్రెస్‌క్లబ్ సభ్యులనుద్దేశించి ప్రసంగిస్తూ ఇటీవలి సంవత్సరాలలో కొన్ని విభేదాలున్నప్పటికీ భారత-అమెరికా సంబంధాలలో మెరుగుదల కనిపిస్తోందని శ్రీ చావన్ చెప్పారు

భారత విదేశాంగ విధానానికి శాంతి, సహకారం, పొరుగుదేశాలతో మంచిసంబంధాలు ప్రాతిపదికలని శ్రీ చావన్ చెప్పారు

పరస్పర గౌరవం, ప్రతి దేశ స్వాతంత్ర్యం ప్రాతిపదికగా ఆసియాలో మంచి సంబంధాల వ్యవస్థను పెంపొందించాలన్న మా లక్ష్యానికి అనుగుణంగా పొరుగుదేశాలతో మంచి సంబంధాలను ఏర్పరచుకొనేందుకు మేము కృషి చేశాం.

పాకిస్తాన్‌తో భారత్ సంబంధాలలో మెరుగుదల వుంది. విస్తా ఒప్పందం కింద పాక్‌తో భారత్ సంబంధాలను మెరుగుపరచుకోవడంతో ఉపఖండంలో సంపన్నతను పెంచుకొనుటకు భారతి సహకార మంగంగా రూపొందించుకోవచ్చున్నదని స్పష్టమయింది.

ఈ విధానానికి అనుగుణంగానే చైనాతో భారత్ సంబంధాలను మామూలు స్థాయికి తీసుకురావడం జరిగిందని శ్రీ చావన్ చెప్పారు

అత్యవసర పరిస్థితి 20 అంశాల ఆర్థిక కార్యక్రమంవల్ల ద్రవ్యోల్బణం అరికట్టబడి ఆర్థిక పురోగతి వుంది అని ఆయన చెప్పారు

1975లో అత్యవసర పరిస్థితి ప్రకటించడానికి దారి తీసిన పరిస్థితులను వివరిస్తూ ప్రభుత్వ కార్యకలాపాలను స్తంభింపచేయడానికి ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయడానికి ప్రయత్నాలు జరిగాయని కొందరు వ్యక్తులు రైల్వేలలో, రేవులలో సమ్మెలు చేయవలసిందిగా పిలుపునివ్వడమే అయన చెప్పారు ఇటువంటి పరిస్థితి మీ దేశంలో ఎప్పుడిలే మామూలు జీవనాన్ని కాపాడడానికి మీ ప్రభుత్వం ఏమి చేస్తుందని భావిస్తున్నారు అని ఆయన అన్నిందారు

ఏడు యువకుని శవం

ఏలూరు అక్టోబరు 11

పాతుని కామేశ్వరరావు అనే 18 ఏళ్ళ వయస్సుగల యువకుని శవం, ఈనిప్రక్క మూత బిగించివున్న ఎండ్రిన్ సీసా అతని చేతిలో ఉన్నట్టుగా ఏలూరు రూరల్ మండలం పోలవరం గ్రామంలో శ్రీ రామస్వామి రోడ్డులో కరెంటుస్థంభం ప్రక్కనే ఈ నెల 6 వ తేదీ ఉదయాన కనుగొనబడింది. కాలూరా పోలీసువారు దర్యాప్తు ప్రారంభించారు.

తన మరణానికి మరణంపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయవలసిందిగా మృతుని తండ్రి శ్రీ బండయ్య అధికారులకు మంత్రులకు, ఉన్నత పోలీసు అధికారులకు అర్జీ లు పంపుతున్నారు

మద్రాస్ మంత్రిసభకు ప్రకాశంజిల్లా నుండి 50మందిప్రతినిధులు

ఒంగోలు అక్టోబరు 12

అక్టోబరు 15 నుండి 19 వ తేదీవరకు మద్రాసులో జరుగుతున్న మహాసభలకు ప్రకాశంజిల్లా నుండి 50 మంది యువజన, విద్యార్థుల ప్రతినిధులు వెళ్ళుతున్నారు. 14 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకల్లా ప్రతినిధులు ఒంగోలు చేరవలసిందిగా జిల్లా యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీ వై. బి. శంకర్రావు కోరుతున్నారు.

బాబ్‌లో అఖిలభారత హోటల్ యజమానుల ఫెడరేషన్ సభ్యులు హాజరై తిరిగి వస్తున్నారు.

మద్రాసులోని ఎగిన్వ, వెస్టిన్ అండ్ మాక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఎక్జిక్యూటివ్ మెంబరు సంస్థకి చెందిన ముగ్గురు ఉన్నతాధికారులు శ్రీ టి ఎస్. కపూర్, కె పి. బాలాజి, మురళీమూర్తులు కూడా ఈ సమావేశంలో మరణించారు. పొందాయిలో తమ కంపెనీ మేనేజర్ల వార్షిక మహాసభకు హాజరై జారు తిరిగి వస్తున్నారు.

టెన్నిస్ ఆటగాడు మెహతా

భారత మాజీ డేవిస్ కప్ ఆటగాడు జిమ్మీ యం. మెహతాకూడా ఈ ప్రమాదంలో మిక్కుకున్నారు.

సిండికేట్ వాయకుని మృతి

తమిళనాడు సిండికేట్ ఉపాధ్యక్షుడు, తమిళనాడు జానపదకళా సూజీ సిండికేట్ వాయకుడు శ్రీ ఆర్. పొన్నప్పనాడార్ కూడా ప్రమాదంలో మృతిచెందిన జారిలో వున్నారు.

సిండికేట్ పార్టీ కార్యాలయంపై జరగాల్సిన అవసరం చేశారు. పార్టీ అంజరు రోజాలు సంతాపాన్ని పాటిస్తుంది.

పార్లమెంటరీ సభ్యుడు శ్రీ యం. ఆర్. అరుణాచలం తన భార్య శ్రీమతి మీనాక్షి, తల్లి శ్రీమతి యం. తమయాంబికతో కలిసి ప్రమాదం నష్టపరిచే తిరిగివస్తూ బొంబాయి విమాన ప్రమాదంలో మరణించారు.

సినీ నిర్మాత మృతి

హిందీచిత్రం "గీత మేరానామ్" నిర్మాత శ్రీ అత్మప్రకాశ్ సేటియాయం బొంబాయి విమానాశ్రయంలో జరిగిన విమాన ప్రమాదంలో మరణించారు.

తదుపరి వెంకటేశ్వరుని దర్శించుకొనేందుకు ఆయన మద్రాసు వెళుతున్నారు. ప్రస్తుతం అయన మరో హిందీ చిత్రం "తందన్" నిర్మిస్తున్నారు.

బొంబాయికి ప్రయాణీకుల బంధువులు

విమాన ప్రమాదంలో మరణించినవారి బంధువులు 30 మంది నేటి ఉదయం మద్రాసునుండి బొంబాయి బయలుదేరి వెళ్ళారు.

మరో 38 మందిని కలకత్తా విమానంలో హైదరాబాదు పంపుతున్నారు. హైదరాబాదు నుండి జారిని ప్రత్యేక విమానంలో బొంబాయి పంపడం జరుగుతుందని ఇండియన్ ఎయిర్‌లైన్స్ వర్గాలు తెలిపాయి.

పైలట్ వివరాలు

ఎ. ఏ సహస్రబుద్, ఎస్ ఇబ్రహీం, పి. ఎస్. భట్, జదీనో, పి వంకట్రామన్, పి. కె. శర్మ, ఎస్. ఎం. మోహన్ ఎ హమీద్, డి శివరాం, శ్రీమతి డి. శివరాం, డి మహేంద్రు, ఆర్. ఆర్. తంగం, ఆర్. పి గుప్తా, శ్రీమతి బర్డోస్ పెపిలీ, యం. సులేమన్, ఒ. పి గుప్తా, ఎస్. రాఘవన్, ఎ. ప్రకాష్, పి దేవరీ, ఎస్ ఎ థేవర్, ఆర్. మధాకరన్, దిల్బ్యా దీక్షన్, కె పార్థసారథి, శ్రీమతి బార్డోస్ సారథి, యం. ఆంధ్రశేఖరన్, ఎస్ పి వాసన్, అరుణాచలం, హెచ్ పి. అబ్దుల్ వలీం, గిల్‌బెర్ట్‌బాబ్, జి రాజుచ్, ఎస్. రామమూర్తి, ఎ ఎస్. శ్రీనివాసన్, పి, ఎల్ ఎం ఛాదా, యం అస్లాం, జి ట్రాన్‌కో యం. మూర్తి, కె పి.బాలాజి, టి ఎస్ కపూర్, డాక్టర్ జి డి రామయ్య, ఎస్. ముత్తు, కె పి బడ్‌వాని, జి ఎస్, బోత్రా, కె సుబ్బారావు కె శివరామ కృష్ణన్, శ్రీమతి ఎస్ అర్తవతి, టి కె మల్లికార్జునరావు పి మొహదికా, కె పి. షా, అల్రిగుప్తా, శ్రీమతి యం. కాంతిమతి, పి. కె. కృష్ణన్ కుట్టి, యం కోదండరామ, ఆర్. ఎస్ నాథన్, ఆర్. డి రాజగోపాలన్, ఆర్. ఎల్. ఎస్, గులాం మొహద్దీన్, శ్రీమతి జి. నాజ్‌ముస్సీసా, కె అదినారాయణ్, పి. రామదాస్ కె ఎ. అబ్రహం, ఎం బుల్లెయ్యా, దిల్బ్యా సుమన్, పి. పి. గణపతి, ఎ. వి. తంగరాజ్, ఎన్. పి పటేల్, పొన్నప్ప నాడార్, శ్రీమతి యం. రామణి, శ్రీమతి ఎన్ పి. చంద్రన్, కె కె చంద్రన్, డాక్టర్ పి. వి రామమూర్తి శ్రీమతి ఎస్. శివకుమార్, పి సంతాని, కె హరిహరన్, శ్రీమతి కె. ఎ. రాజగోపాలన్, టి. ఆర్. టీహన్, టి పి. పాముర్, శ్రీమతి యం. ఉమాపతి, శ్రీమతి ఎ మీనాక్షి, పి జయరామన్, శ్రీమతి ఇ కె పాముర్, యం ఎ. శ్రీధర్, ప్రకాష్, కె ధనరాజన్, కుమారిఎన్ చంద్రన్, కుమారిపి ఎస్. మాణిక్యం, కుమారి ఇ పి చంద్ర, ఎస్. చంద్రన్, కుమారి అంబిలి చంద్రన్, శ్రీమతి జయలక్ష్మి.

విమాన సిబ్బంది

కెప్టెన్ కె డి. గుప్తా (కమాండర్) కెప్టెన్ కె యర్. ప్రసాద్ (కో. పైలట్) ఫ్లయిట్ ఇంజనీరు శ్రీ యస్. పి. వారెన్, పోర్టర్ (పుర్సర్), ఎయిర్ హోస్టెస్‌లు: మిస్ గుమార్, మిస్ కౌషిక్.

సినీతార మృతి

నేటి ఉదయం బొంబాయి విమానాశ్రయంలో జరిగిన విమాన ప్రమాదంలో ప్రముఖ సుప్రసిద్ధ సినీతార రాజేంద్ర అమె తల్లి, ముగ్గురు చెల్లెళ్ళు వున్నారని విమాన వర్గాలు తెలిపాయి,

ఒక వ్యాలే స్కూలుకంటేపాటు దుబాయ్ నుండి మిస్ రాజీ చంద్ర తిరిగి వస్తోంది. నేటి సాయంత్రమే మరో పాంస్కృతిక బృందంలో భాగంగా అమెరికా బయలుదేరవలసివుంది.

రాజేంద్ర యితరవరకూ ఒక తెలుగు, ఒక తమిళ చిత్రంతో సహా మొత్తం 60 సినిమాల్లో నటించింది. ప్రస్తుతం నిర్మాణంలోవున్న మరో 20 చిత్రాలలో ఆమె నటిస్తుంది. 1975లో ఆమెకు కేంద్ర ప్రభుత్వ ఉత్తమనటి బహుమతి కూడా వచ్చింది.

మిస్ రాజీకోసమే నేటి సాయంత్రం అమెరికా వెళ్ళవలసి ఉన్న పాంస్కృతిక బృందం తన పర్యటనను రద్దు చేసుకుంది

యిద్దరు హోటల్ యజమానులు మృతి

మదురైలోని పాండ్యన్ హోటల్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ పి సి. యం. గణపతి, మద్రాసులోని హోటల్ సుదర్శన్ ఇంటర్ నేషనల్ జనరల్ మేనేజరు శ్రీ కె. కె చంద్రన్‌లు కూడా విమాన ప్రమాదంలో మరణించిన జారిలో వున్నారు. పొరగా

ఆర్. టి. సి. నిర్మించిన 1000వ బస్సు

హైదరాబాదు, అక్టోబరు 11

గత ఆగస్టు నెలాఖరుకు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు చెందిన ఇన్నూ బాడీ నిర్మాణ విభాగం ఇన్నూ బాడీల నిర్మాణాన్ని పూర్తి చేసింది. 1966 జూలై నెలలో ప్రారంభించిన ఈ సంస్థ 10 సంవత్సరాలను పూర్తిచేసింది.

రవాణా సంస్థ స్వయంగా నిర్మించే ఈ బస్సు బాడీలు నాణ్యత విషయంలో యితర సంస్థలు తయారుచేసే జాబితో పోటీ చేస్తాయి సంస్థకు కావలసిన బస్సు బాడీ సరకరాల ఉత్పత్తిని, నాణ్యతను పెంచడానికి రవాణా సంస్థ తీవంగా కృషి చేస్తుంది. ఈ విభాగం నెలకు 18 బస్సు బాడీలను నిర్మిస్తుంది. బస్సు బాడీలను స్వయంగా నిర్మించడం ద్వారా రవాణా సంస్థ 18 లక్షల రూపాయలను ఆదా చేస్తుంది. ఈ విభాగంపై వచ్చే ఆదాయంలో 50 శాతం పైగా తిరిగి ఈ విభాగానికే పెట్టుబడి పెట్టడం జరుగుతుంది. ఇటీవల ప్రవేశపెట్టిన ఇన్ పెంటిఫ్ పథకంద్వారా నెలకు 15 బాడీలనుండి 18 వరకు పెరిగి, ఉత్పత్తి పెంపుదలకుదోహదం చేస్తున్నది ఈపథకం వల్ల పెరుగుదల్చే 5.4 లక్షల రూపాయల లాభముతోసహా. రవాణా సంస్థ అదనంగా రూ.మ్మిది లక్షల రూపాయలను ఆదా చేస్తుంది. ఈ పథకం ప్రవేశపెట్టిన తరువాత పొదుపు స్థాయి ఇరవై శాతం పెరిగింది

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్

నోటిఫికేషన్

ఇంజన్ డ్రైవర్లు, పైప్‌లైన్ ఫిట్టర్లు వగైరాలకు

1976 నవంబరు/డిసెంబరులో పరీక్ష

1976 డిసెంబరు నెలలో జరుగు ఈ క్రింది పరీక్షలకు హాజరు కాగోరు జారినుండి దరఖాస్తులు స్వీకరించడానికి చివరిగడువు 1976 అక్టోబరు 30.

1. ఇంజన్ డ్రైవర్లకు సర్టిఫికేట్ ఆఫ్ కాంపిటెన్సీ
2. ఇంజన్ అవరేటర్లు (సెకండ్‌క్లాస్) సర్టిఫికేట్ ఆఫ్ కాంపిటెన్సీ
3. ఇంజన్ అవరేటర్లు (థర్డ్‌క్లాస్) సర్టిఫికేట్ ఆఫ్ కాంపిటెన్సీ
4. రెఫ్రిజిరేటర్ మెషీన్ల ఆపరేటర్లకు సర్టిఫికేట్ ఆఫ్ కాంపిటెన్సీ
5. హెడ్‌వర్క్స్ (వాటర్‌వర్క్స్) ఫిట్టర్లకు సర్టిఫికేట్ ఆఫ్ కాంపిటెన్సీ
6. వాటర్‌వర్క్స్ పైప్‌లైన్ ఫిట్టర్లకు సర్టిఫికేట్ ఆఫ్ కాంపిటెన్సీ

ఈ పరీక్షలకు పూర్వోదరచిన అభ్యర్థులు సెక్రటరీ, స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్, హైదరాబాదువారికి స్వంతచిరునామాతో కూడిన కవరు, ప్రతి పాలంకు 0.25 పైసల చొప్పున లెక్కకట్టిన ముద్రితానికి స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాద్‌లోగాని లేదా రాష్ట్రంలోని ప్రభుత్వ ట్రెజరీ లేదా సబ్ ట్రెజరీలోగాని ఈ క్రింది అకౌంట్ హెడ్‌కు చెల్లించిన చలాను జతపరచి దరఖాస్తుపంపి అలాపొందిన నిర్ణీత పాలాలో అప్లికేషన్ పెట్టుకోవాలి.

"077, ఎడ్యుకేషన్ - యస్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఎ) ట్యూషన్ మరియు యితర ఫీజులు - అప్లికేషన్ ఫారం వరవూకు ఫీజు".

ఇతర వివరాలకు ఆంధ్రప్రదేశ్ గెజెట్‌లో త్వరలో ప్రకటించబడే సవివరమైన "నోటిఫికేషన్" చూడాల్సిందిగా అభ్యర్థుల ప్రార్థనలు.

సం॥ పి. హెచ్. యస్. బి. శర్మ,
సెక్రటరీ,
స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్
అండ్ ట్రైనింగ్, ఆం. ప్ర. హైదరాబాదు.

DIPR 1607/76

దక్షిణమధ్య రైల్వే

టెండరు-నోటీస్

నెం. డి.ఎస్./డబ్ల్యు./బి.జడ్.ఎ./48/76

దిగువ పంతకంవారు క్రింద మదహరించబడిన పనులకు 1.11 1976న 15 గంటల వరకు పేర్వేరు సీలు టెండరులను ఆహ్వానిస్తున్నారు.

టెండరు నెంబరు	పని వివరం	రమారమి విలువ	ధరావత్తు సొమ్ము
118/76	విజయవాడలో జారాపేట, గుంటి పేట గూడ్స్ షెడ్ల విస్తరణకి సంబంధించిన ప్రతిపాదనలు (ఐటమ్/ఒకటి మాత్రమే)	రు. 50 000	రు. 1 250

